వేలం నిలిపే దాకా పోరాడుతాం

- కార్మికులకు అండగా బీఆర్ఎస్ • సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీ వంతపాడడం సిగ్గుచేటు
- కార్మిక సదస్సులో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

నదస్సులో మాట్లాడుతున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

నదస్సుకు హాజరైన టీబీజీకేఎస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

గోదావరిఖని, జూలై 8 : సింగరేణి బొగ్గు బ్లాక్‌ల వేలం పక్రియను నిలిపివేసేంత వరకు పోరాడుతామని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. బొగ్గు బ్లాక్‌ల వేలానికి నిరసనగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలోని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో మంగళవారం రాత్రి జరిగిన కార్మిక సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెందిన బొగ్గు బ్లాక్‌లను వేలం వేసే పక్రియను నిలిపివేస్తున్నట్లు ప్రకటించే వరకు సింగరేణి సంస్థలో అగ్గి రగులుతూనే ఉంటుందన్నారు. ఎన్నికలకు ముందు సింగరేణిని రక్షిస్తామని గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి బీజేపీ వంతపాడడం సిగ్గుచేటన్నారు. గనుల వేలాన్ని ఆపకుంటే రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డి ఖబడ్దార్ అని హెచ్చరించారు. నాలుగు బొగ్గు బ్లాక్‌ల వేలంతోనే ఈ పక్రియ ఆగదని, సింగరేణి నష్టాలను రుచి చూసే వరకు కాంగ్రెస్, బీజేపీ నాయకులు పని చేస్తారని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలోనే బొగ్గు గనుల వేలం ప్రారంభమైందని, అదే బాటలో బీజేపీ పయనిస్తుందన్నారు. లక్షలాది మందికి జీవితాన్ని ప్రసాదించిన సింగరేణి సంస్థను కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. బలమైన కార్మిక ఉద్యమంతోనే సంస్థను ఆదుకుంటామన్నారు. ప్రైవేటు రంగంలోకి బొగ్గు పరిశ్రమ వెళ్తే కార్మికుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. సంస్థ పరిస్థితి ప్రమాదకరంగా ఉంటుందని చెప్పారు. వేలంపై ప్రతి కార్మికుడికి టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు అవగాహన కల్పించి, వేలానికి వ్యతిరేకంగా కదిసి వస్తున్న వారందరితో పోరాటం తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. సంస్థ అస్థిత్వాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాల్సిన అవసరం వచ్చిందని, వేలానికి నిరసనగా టీబీజీకేఎస్ చేస్తున్న ఆందోళనల్లో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మంగళవారం గోదావరిఖనిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన ఉండాల్సి ఉండగా పలు కారణాలతో రాలేకపోయారని తెలిపారు. టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, సీనియర్ నాయకుడు కౌశిక హరి, టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సీనియర్ ఉపాధ్యక్షుడు నూనె కొమురయ్య, కేంద్ర నాయకులు పర్లపల్లి రవి, సంపత్‌రెడ్డి, బండి రమేశ్, ఓ రాజశేఖర్, సదానందనం, కనకం శాంసన్, బడికల సంపత్‌కుమార్, వివిధ డివిజన్‌ల ఉపాధ్యక్షులు వడ్డెపల్లి శంకర్, ఐలి శ్రీనివాస్, నాగేల్లి సాంబయ్య, పెట్టం లక్ష్మణ్, మేడిపల్లి సంపత్, మల్రాజు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కుట్రలను పటాపంచలు చేయాలి

కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్‌ల వేలం పక్రియ ప్రకటించినప్పటి నుంచి రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ పోరాట పంతా ఇప్పటికీ కొన సాగుతూనే ఉన్నది. వేలంపై కేంద్రం కుట్రలను ఎప్పటికప్పుడు పటాపంచలు చేయాలి. ఆ దిశగా కార్యకర్తలు ముందుకు సాగాలి. బొగ్గు గనుల అంశంపై బీఆర్ఎస్ స్పష్టమైన వైఖరితో ముందుకు సాగుతున్నది. కార్మికుల సంక్షేమ, భద్రత, ఇతర అంశాలకు గతంలో బీఆర్ఎస్ సర్కార్ ఎంతో ప్రాధాన్యత ఇచ్చింది. ఇప్పుడు ఒకవైపు కేంద్రం, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను ఇబ్బందులకు గురిచేసేలా వ్యవహరిస్తున్నది. గనుల వేలానికి వ్యతిరేకంగా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న పోరాటానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా ఉంటారు. రానున్న రోజుల్లో జరిగే పోరాటాల్లో ఆయన పాల్గొంటారు.

- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

మరో తెలంగాణ ఉద్యమంలా పోరాటం

ప్రత్యేక రాష్ట్రం కోసం ఏ విధంగా అన్ని వర్గాల వారు పోరాటం చేశారో ? అదే పద్ధతిలో బొగ్గు బ్లాక్‌ల వేలంపై పోరాడాల్సిన అవసరం ఏర్పడింది. సింగరేణి సంస్థకు చెందిన బొగ్గుబ్లాక్‌లు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తే ప్రమాదం. తక్కువ వేతనాలతో కార్మికుల శ్రమ దోపిడీ జరుగుతున్నది. టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో గత కొంతకాలంగా వేలం అంశంపై నిర్వహిస్తున్న పోరాట కార్యక్రమాలకు కార్మికుల ఆసక్తి చూపుతున్నారు. టీబీజీకేఎస్ శ్రేణులు రానున్న రోజుల్లో స్ఫూర్తితో ముందుకు సాగాలి.

- టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

లాజిస్టిక్స్ ఏజెంట్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

తెలంగాణచౌక్, జూలై 9 : టీజీ ఆర్టీసీ లాజిస్టిక్స్ ఏజెంట్ల కోసం ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సేల్స్ టీం లీడర్ రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లో ఏజెంట్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. జిల్లా కేంద్రం ఏజెంట్ కోసం రూ.5 వేలు, మండల కేంద్రాల్లో ఏజెంట్ కోసం రూ.వెయ్యి డీడీ రూపంలో చెల్లించాలన్నారు. ఆసక్తి గల వారు కరీంనగర్, పెద్దపల్లి జిల్లా కేంద్రాలతో పాటు గోదావరిఖని, హుజూరాబాద్ వారు సేల్స్ టీం లీడర్ రాజు (9154298581), జగిత్యాల జిల్లా కేంద్రంలోపాటు జిల్లా పరిధిలోని మండలాల వారు రమేశ్(9154298572), సిరిసిల్ల జిల్లా కేంద్రంతో పాటు మండల పరిధి వారు శేఖర్‌రావు(9154298576), హుస్నాబాద్ మండలం వారు సురేశ్(9154298673) సేల్స్ టీంను సంప్రదించాలని సూచించారు.

మాట్లాడుతున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

ఎన్నికల హామీలు నెరవేర్చాలి

చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కార్పొరేషన్, జూలై 9: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. ప్రస్తుత పాలన చూస్తుంటే.. నాటి సమైక్య పాలన పరిస్థితులు కనిపిస్తున్నాయని విమర్శించారు. కరీంనగర్‌లోని 37వ డివిజన్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, మెగా డీఎస్సీ నిర్వహిస్తామని చెప్పారని.. ఇప్పటివరకు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. డీఎస్సీ అభ్యర్థులపై లాఠీఛార్జీలు, అరెస్టులు చేసి హింసిస్తున్నారని విమర్శించారు. అబద్ధపు హామీలతో మోసం చేసిన నయవంచక ప్రభుత్వం కాంగ్రెస్ అని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఢిల్లీకి వెళ్లిరావడం, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడంలో ఉన్న ఆసక్తి డీఎస్సీ అభ్యర్థులపై లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో నోటిఫికేషన్ ఇచ్చి.. పరీక్షలు నిర్వహించిన ఉద్యోగాలకు అపాయింట్‌మెంట్లు ఇవ్వడం తప్పా.. గడిచిన ఏడు నెలల్లో కాంగ్రెస్ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకూ బీఆర్ఎస్ పోరాడుతుందన్నారు. ఇప్పటి వరకు విద్యాశాఖకు మంత్రిని కేటాయించని ఘనత రేవంత్‌రెడ్డిదన్నారు. డీఎస్సీని వాయిదా వేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విడిచిపెట్టి ప్రసక్తే లేదన్నారు. కేసీఆర్ పాలనలో 2.30లక్షలు ఉద్యోగాలు కల్పించామని గుర్తు చేశారు. ఈ యేడాదిలోగా 2లక్షల ఉద్యోగాలు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్‌గౌడ్, నాయకులు చేతి చంద్రశేఖర్, ఆరె రవిగౌడ్, చుక్క శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లులపై కొరడా

- సీఎంఆర్ ఇవ్వని మూడు మిల్లులకు నోటీసులు
- గద్దలపల్లిలోని లక్ష్మీప్రసన్న రైస్‌మిల్లుపై కేసు
- ₹11 కోట్ల విలువైన బియ్యం మాయం
- వివరాలు వెల్లడించిన జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ముప్పిడి శ్రీకాంత్

పెద్దపల్లి, జూలై 9 (నమస్తే తెలంగాణ): సీఎంఆర్ ఇవ్వని రైస్‌మిల్లులపై జిల్లా పౌర సరఫరాల అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. పెద్దపల్లి కలెక్టర్ కోయశ్రీహర్ష ఆదేశాల మేరకు అత్యధికంగా బకాయి ఉన్న మూడు రైస్‌మిల్లులపై కేసులు నమోదు చేయడానికి సమాయత్తం అయ్యారు. అందులో భాగంగా ఆ మిల్లులకు నోటీసులు జారీ చేశారు. అయితే రెండు రైస్‌మిల్లుల యజమానులు వారంపాటు సమయం అడుగగా.. మంథని మండలం గద్దలపల్లిలోని లక్ష్మీ ప్రసన్న రైస్‌మిల్లుపై కేసు నమోదు చేశారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ ముప్పిడి శ్రీకాంత్ వివరాలు వెల్లడించారు. మంగళవారం ఆయన 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడారు. లక్ష్మీప్రసన్న రైస్‌మిల్లు నుంచి ₹11కోట్ల విలువైన సీఎంఆర్ ఇవ్వాల్సి ఉండగా, వారు స్పందించకపోవడంతో యజమాని వరప్రసాదరావుపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. అదేవిధంగా పెద్దపల్లిలోని విజయశ్రీ రైస్‌మిల్లు, గోలివాడ మండలంలోని తుల్జాభవాని రైస్‌మిల్లుల యజమానులకు వారంపాటు సమయం ఇచ్చినట్టు చెప్పారు. ఆ లోగా క్లియర్ చేయకపోతే వారిపై సైతం కేసులు నమోదవుతాయని వివరించారు. గతంలో మంథని మున్సిపల్ పరిధిలోని కూచిరాజ్‌పల్లిలో గల వెంకటసాయి రైస్‌మిల్లు ₹8.50కోట్లు, మారుతి ఇండస్ట్రీస్ ఏకంగా ₹21.64కోట్ల ధాన్యాన్ని లూటీ చేయగా, ఆ రెండు మిల్లుల యజమానులపై ఫిబ్రవరిలో కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. వారిపై మంథని పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేసి, రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అయితే వెంకటసాయి రైస్‌మిల్లు యాజమాన్యం 125శాతం ఫెనాల్టీతో బకాయిపడ్డ రైస్ ఇవ్వడానికి ముందుకురాగా, మారుతి రైస్‌మిల్లు నుంచి ఎలాంటి స్పందనలేదన్నారు. 2024-25సీజన్‌లో మొత్తం వసూలైన మిల్లుల వారికి మాత్రమే సీఎంఆర్ ఇస్తామన్నారు. డిఫాల్ట్ అయినవారికి ఎట్టి పరిస్థితుల్లోనూ ధాన్యం ఇచ్చేదిలేదన్నారు. ఈ సీజన్‌లో ఇంకా 2.3లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం రావాల్సి ఉండగా, 40వేల టన్నుల బియ్యానికి డబ్బులు చెల్లించారన్నారు. ఇంకా మిల్లర్ల నుంచి లక్షా 60వేల మెట్రిక్ టన్నుల బియ్యం రావాల్సి ఉందన్నారు.

రజిస్ట్రీ సం. డీ.ఎల్.- 33004/99 | రిజిస్టర్ నం. డి.ఎల్ -33004/99

भारत का राजपत्र

భారత రాజపత్రం

సీ.పీ.-డీ.ఎల్.-అ.-15062024-254732
సిజి-డిఎల్-ఇ 15062024-254732
असाधारण
విశేష పత్రం
भाग II—खण्ड 3—उप-खण्ड (ii)
పార్ట్ II – సెక్షన్ 3 – సబ్ సెక్షన్ (ii)
प्राधिकार से प्रकाशित
అధికారిక ప్రకటన

సం. 2175] నई दिल्ली, बृहस्पतिवार, जून 13, 2024/ज्येष्ठ 23, 1946
నం. 2175) న్యూ ఢిల్లీ, గురువారం, జూన్ 13, 2024/జ్యేష్ఠ 23, 1946

రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ
ప్రకటన

న్యూ ఢిల్లీ, 13 జూన్, 2024

S.O.2282(E)–జాతీయ రహదారుల చట్టం 1956 (48 ఆఫ్ 1956)లోని సెక్షన్ 3Aలోని సబ్–సెక్షన్ (1) (ఇక మీదట సదరు చట్టంగానిర్దేశించబడును) ద్వారా సంక్రమించిన అధికారాల్ని వినియోగించుకుంటూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో (నిజామాబాద్ రోడ్డు, కోరుట్ల, తెలంగాణ–505326) తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో కి.మీ. 69.300 నుండి కి.మీ. 86.040 వరకు భూమి విస్తరణలో ఎన్‌హెచ్ 63 యొక్క నిర్మాణం (వెడల్పు చేయుట/ పేవ్డ్ షోల్డర్‌తో రెండు లేన్లు/ ఫోర్ లేనింగ్ మొ.వి) నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కొరకు దిగువ షెడ్యూలులో ఇవ్వబడిన సంక్షిప్త వివరణగల భూమి ప్రజోపయోగార్థము కావలసియున్నదని సంతృప్తి చెందిన తరువాత సదరు భూమిని సేకరించాలనే ఉద్దేశాన్ని ఇందుమూలముగా ప్రకటిస్తోంది.

పేర్కొన్న భూమిపై ప్రయోజనం గల ఏ వ్యక్తి అయినా, అధికారిక గెజిట్‌లో ఈ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి ఇరవై ఒక్క రోజులలోపు సదరు చట్టంలోని సెక్షన్ 3Sలోని సబ్–సెక్షన్(1) క్రింద పైన తెలిపిన ఉద్దేశానికి సదరు భూమి వినియోగానికి అభ్యంతరాన్ని తెలపవచ్చును.

అట్టి ప్రతి అభ్యంతరాన్ని సమర్థ ప్రాధికారి అనగా **రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ మరియు భూ సేకరణ కొరకు సమర్థ ప్రాధికారి (CALA) NHAI,** కోరుట్ల జగిత్యాల జిల్లా, తెలంగాణ వారికి వ్రాతపూర్వకముగా దానికి గల కారణాలు తెలియజేయవలెను మరియు సమర్థ ప్రాధికారి అభ్యంతరము తెలిపే వ్యక్తికి స్వయంగా లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా తెలియజేసేందుకు అవకాశం కల్పిస్తారు మరియు అట్టి అభ్యంతరాలు విచారించిన తరువాత మరియు సమర్థ ప్రాధికారి అవసరమని భావిస్తే తదుపరి విచారణ జరిపిన తరువాత అభ్యంతరాలను అనుమతిస్తూ లేదా అనుమతించకుండా ఉత్తర్వు జారీ చేస్తారు.

సదరు చట్టంలోని సెక్షన్ 3C లోని సబ్–సెక్షన్ (2) క్రింద సమర్థ ప్రాధికారిచే ఇవ్వబడే ఏ ఉత్తర్వు అయినా తుదిగా వుంటుంది. ఈ ప్రకటన పరిధిలో కవర్ చేయబడే భూమి ప్లాన్లు మరియు భూమి ఇతర వివరాలు సమర్థ ప్రాధికారి యొక్క పైన తెలిపిన కార్యాలయంలో లభిస్తాయి మరియు ఆసక్తిగల వ్యక్తులు తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూల్

తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో కి.మీ. 55 నుండి కి.మీ. 69.25 వరకు (RJX9+Q73 నిజామాబాద్ రోడ్డు, ఎన్‌ఆర్‌ఎస్‌పి క్యాంప్, మెటిపల్లి, తెలంగాణ–505325) భూమి విస్తీర్ణముతో ఎన్‌హెచ్–63లో ఉన్న కట్టడాలతో లేదా కట్టడాలు లేకుండా సేకరించవలసిన భూమి సంక్షిప్త వివరణ.

ఇంగ్లీష్ మరియు హిందీలో నోటిఫికేషన్ కొరకు స్కాన్ చేయండి | తెలుగులో నోటిఫికేషన్ కొరకు స్కాన్ చేయండి

జిల్లా: జగిత్యాల
పబ్లికేషన్ తేదీ: 13-06-2024
https://egazette.gov.in/
https://morth.gov.in/
https://bhoomirashi.gov.in/sault/newsrep/showfile.cshtml?TND=bGFlVGlnyZWVD02ZpbGVz&fk=bm90eWZpY2F0aW9uX2lk&fkid=Njg1MjE=&EncHid=-964555177

[F. No. NHAI/PIU/MNCL/AJM/2022/3a-01/3A2]
అభయ్ జైన్, డిప్యూటీ సెక్రటరీ

రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్,
మరియు సమర్థ ప్రాధికార భూ సేకరణ, (CALA), NHAI, కోరుట్ల (ఎన్‌హెచ్–63)

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

సంధ్య 35 ఎంఎం ఎ/సి -ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ (ఒక రోజు మాత్రమే)
తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
వైజయంతి 70 ఎంఎం ఎ/సి - నాచారం
సాయిరంగ 70 ఎంఎం ఎ/సి - మియాపూర్

AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
ASIAN పినీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
ASIAN శివగంగ - బిల్‌సుఖ్‌నగర్
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN దివ్యశ్రీ రాధిక - కాప్రా
జెపి ఎ/సి - చందానగర్
ASIAN షా కాంప్లెక్స్ - చింతల్
ASIAN పినీమార్ట్ - ఆర్.సి.పురం
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఐనాక్స్‌మాల్ - మాదాపూర్
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట

ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
PVR ఎర్రమంజిల్ (4D)(తెలుగు)
PVR పీవీఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్
లులు మాల్ - కూకట్‌పల్లి
CCPL - మల్కాజ్‌గిరి
డి.ఎస్.ఎల్ - ఉప్పల్
మంత్రిమాల్ - అత్తాపూర్
మధు ఎ/సి - శాలిబండ
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - బడేపల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
అపర్ణ సినీమాస్ - నల్లగండ్ల

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీసరసింహా - మియాపూర్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎం - మదీనాగూడ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX పత్వవెస్టెఫ్ మాల్ - కూకట్‌పల్లి
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
AMR ఎఎంఆర్ - మౌలాలి
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్
ASIAN సీపీ స్క్వేర్ - ఉప్పల్
తివోలి ఎ/సి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్‌బినగర్
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి

అంజలి 70 ఎంఎం ఏ/సి- సికింద్రాబాద్
పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ
మెగా 70 ఎంఎం ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్
రాజధాని డీలక్స్ ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్
పినీటోన్ ఇంద్రనాగేంద్ర-కర్మన్‌ఘాట్
విజేత 70 ఎంఎం ఏ/సి- బోరబండ
సాయిరాం 70 ఎంఎం ఏ/సి- మల్కాజిగిరి
SVC ఈశ్వర్ 70 ఎంఎం ఏ/సి- అత్తాపూర్
SVC సంగీత 70 ఎంఎం ఏ/సి- ఆర్.సి.పురం
శ్రీరాములు 70 ఎంఎం ఏ/సి- మూసాపేట
శివశక్తి 70 ఎంఎం ఏ/సి- కాప్రా
SVC లక్ష్మి 70 ఎంఎం ఏ/సి- కర్మన్‌ఘాట్
సూపర్ 70 ఎంఎం ఏ/సి- బాలాపూర్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
పంపూర్ణ 70 ఎంఎం ఏ/సి- వనస్థలిపురం
సన్నేషన్‌సన్‌పైన్- ఖైరతాబాద్
స్వప్న 70 ఎంఎం ఏ/సి- కాటేదాన్
సాయిపూజ 70 ఎంఎం ఏ/సి- సూరారం
రంగ 70 ఎంఎం ఏ/సి- జీడిమెట్ల
బిఆర్ హైటెక్ 70 ఎంఎం ఏ/సి- మాదాపూర్
లక్ష్మికళా -మూసాపేట్

విఎల్ఎస్ శ్రీదేవి 70 ఎంఎం ఏ/సి- చిలకలగూడ
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఏ/సి- ఉప్పల్
శ్రీలక్ష్మి కళామందిర్ 70 ఎంఎం ఏ/సి- అల్వాల్
శ్రీప్రేమ 70 ఎంఎం ఏ/సి- తుక్కుగూడ
తాక్యూరి 70 ఎంఎం ఏ/సి- ఇసిఐఎల్
శ్రీకృష్ణ 70 ఎంఎం ఏ/సి- అలియాబాద్
శివరంజిని 70 ఎంఎం ఏ/సి- ఇన్నాపూర్
వెంకటేశ్వర 70 ఎంఎం ఏ/సి- తూప్రాన్
వెంకటేశ్వర 70 ఎంఎం ఏ/సి- గుమ్మడిదల
సంతోష్ 70 ఎంఎం ఏ/సి- ఇబ్రహీంపట్నం

హిందీ వెర్షన్
ముక్తా ఎ2 రామకృష్ణ 35 ఎంఎం ఏ/సి-అబిడ్స్
పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ
అపర్ణ సనీమాస్-నల్లగండ్ల

తమిళ్ వెర్షన్
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
INOX జి.ఎస్.ఎం - మదీనాగూడ
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి
AMR ఎఎంఆర్ - మౌలాలి
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా

మరియు మీ అభిమాన థియేటర్లలో GLOBAL CINEMAS LLP

తగ్గించబడిన టికెట్ ధరలతో చూసి ఆనందించండి :
సింగిల్ స్క్రీన్స్ : 175/-,110/-, 50/-, మల్టిప్లెక్స్ : 295/- 350/-

UNANIMOUS EPIC BLOCKBUSTER

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
తారకరామ 70 - కాచిగూడ(2డి తెలుగు) 10.45,2.15,5.45,9.15
మెగా 70 ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్
ప్రశాంత్ - సికింద్రాబాద్
మహాలక్ష్మి 70 కాంప్లెక్స్ - కొత్తపేట
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
11.00,2.15,2.30,6.15,9.20,9.30
ఏషియన్ ముకుంద్ - మేడ్చల్
సాయిరంగ - మియాపూర్
విజేత ఎ/సి - బోరబండ
సుష్మ ఎ/సి - వనస్థలిపురం
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
వైజయంతి - నాచారం
సూపర్ ఎ/సి - బాలాపూర్
జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం
అలంకార్ - లంగర్‌హౌస్
సాయిపూజ ఎ/సి - సూరారం
భుజంగ ఎ/సి - జీడిమెట్ల
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
శివశక్తి 70 ఎ/సి - కాప్రా
BR హైటెక్ ఎ/సి - మాదాపూర్
శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
వెంకటరమణపద్మావతి - కాచిగూడ
తాక్యూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్
11.15,2.30,6.00,9.30
స్వప్న 35 ఎ/సి - కాటేదాన్
MRR సాయిరాం - పోచంపల్లి
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
శ్రీకృష్ణ ఎ/సి - హలియాబాద్
వెంకటసాయి ఎ/సి - కీసర
రాఘవేంద్ర - బీబీనగర్
VLS శ్రీదేవి - చిలకలగూడ
వెంకటేశ్వర - గుమ్మడిదల

పెన్నేషన్ - ఖైరతాబాద్ (3డి హిందీ)11.00,2.30,6.30,10.00
రామకృష్ణ 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ (3డి హిందీ)

3డి తెలుగు వెర్షన్

కోణార్క్ ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్
SVC శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
జగదాంబ - ఘట్‌కేసర్
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి
పెన్నేషన్ సినిమాస్ - ఖైరతాబాద్
తెలుగు 3డి: 11.00,2.30,6.00,9.30
SVC సంగీత - ఆర్.సి.పురం
SVC ఈశ్వర్ - అత్తాపూర్
నర్తకి 70 ఎ/సి - అల్వాల్

AMB ఎఎంబి - గచ్చిబౌలి 7.40,8.00 8.05,8.15,8.35,11.15,11.35,11.45,2.50,3.05,3.20,3.25, 6.25,6.45,6.55,10.00,10.15,10.20,10.35 (హిందీ 3డి) 10.30 (హిందీ 2డి) 12.05,7.10 (తెలుగు 3D) 11.50,3.40,7.00
ఎఎఎ - అమీర్‌పేట్ 9.45,11.30 12.05,3.00,3.20,3.35,6.30,7.10,10.15,10.40 (హిందీ 2D) 11.25, 2.55,6.35,10.05 (తెలుగు 3D) 1.20,6.50,10.20
పినీప్లెక్సెట్ - కొంపల్లి 10.05 10.20,12.10,12.20,3.40,4.10,7.00,7.15,10.20,10.30 (హిందీ 2D) 3.50,10.40 (తెలుగు 3D) 10.25
ASIAN శివగంగ ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్ 11.00,11.15,2.00,6.00,6.15 9.00,9.15 (తెలుగు 3D) 6.15
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ 10.05,10.20,12.10,12.10,3.40 4.10,7.00,7.15,10.20,10.30 (హిందీ 2D) 3.30,10.40 (తెలుగు 3D) 10.30,10.20PM
రాధిక - కాప్రా 10.20,12.15 12.45,3.30,3.40,7.00,7.30,10.30 (తెలుగు 3D) 3.40,7.15,10.45
జెపి - చందానగర్ 10.10,10.20 12.40,1.00,3.35,3.50,4.00,6.50,7.00 7.20,10.10,10.35,10.45(తెలుగు 3D) 1.10,7.35 (హిందీ 2D) 4.10,10.25
సిటీ ప్లస్ కాంప్లెక్స్ - చంపాపేట 11.15,11.30 2.15,6.15,6.30,9.15,9.30 (తెలుగు 3D) 2.30
స